www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| ఆదివారం | 20-07-2025 |

## ఎవరు బరిలో ఉన్నా ఆ సీటు మాకే..!

### జూబ్లీహిల్స్ గెలుపు మాదే.. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

- వాస్తవం, హైదరాబాద్

# అధికార యావ అంతింత కాదయా!






### మూడేండ్ల ముందు నుంచే సీఎం సీటు కోసం సిగపట్లు..!

పదేండ్లూ నేనేనన్న సీఎం రేవంత్.. అట్లా ఎట్లా కుదురుతదన్న కోమటిరెడ్డి..

బీసీ సీఎం సీటు కోసం బీజేపీలో మాటల దాడులు..

ఈటలకు పొగబెట్టిన బండి.. బండి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఈటల..

సీఎం కావాలనుంది.. తప్పేముంది..? అంతరంగాన్ని ఆవిష్కరించిన కవిత..

కేటీయారే కాబోయే సీఎం.... బీఆరెస్‌లో విస్తృత ప్రచారం..

జనం గోడు పట్టదు.. రాష్ట్రంలో మారిన పొలిటికల్ పోకడలు...

రాజకీయం రంగు మారింది. పొలిటికల్ పోకడలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఓ వైపు ఆర్థిక మాంద్యం ఛాయలు. పనులు లేక దిక్కు తోచని స్థితి. అంతా ఆగమాగం. కానీ మన నేతలకు అధికార యావ ఎంతలా పెరిగిపోయిందంటే జనాలను కూడా లెక్క చేయనంత. ఎవరేమనుకుంటున్నారో సోయి తప్పినంత. బూతులు మాట్లాడుతూ బహిరంగంగా బట్టలు చింపేసుకునేంత.

(దండుగుల శ్రీనివాస్)

ఇంకా మూడేండ్లు ఉండగానే అధికార పార్టీ మళ్లీ మళ్లీ మాకే అంటోంది పీఠం. వరుసగా మరో రెండు టర్ములు మాదేరోయ్.. కావాలంటే రాస్కోరా సాంబా! అని కూడా కాలరెగరేస్తోంది. మళ్లీ మళ్లీ నీకే అయితే మేమేంగాము. దాని కోసమేగా మేం కాచుక్కూర్చుంది.. అని ఇంకొకడు లేస్తడు. అబ్బా మా మనసులో మాట బాగానే చెప్పావు రోయ్... నీకు థ్యాంక్స్ అన్నట్టుగా కొందరు కూల్ అవుతారు. ముందొచ్చిన చెవులకన్నా వెనుకొచ్చిన చెవులే వాడి.. అన్నట్టుందిరోయ్ మనోడి యావ్వారం అని చెవులు కొరుక్కుంటారు. బయటకు అనరు. కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది కాబట్టి. ఇక ప్రధాన ప్రతిపక్షంలో సీఎం సీటు కోసం లొల్లి ఎక్కడికొచ్చిందంటే.. కుటుంబం పరువు బజారున పడేసేంత. రక్తసంబంధం కాదు.. అధికార యావే మిన్న అనేంతగా. తండ్రి గుండెల మీద గారాబంగా పెరిగి సీఎం సీటు కోసం తండ్రి గుండెల్నే తన్నేంత. అన్నాచెల్లెల్లిద్దరు తండ్రి ప్రాణాలనే పణంగా పెట్టేంత. బీసీలకు సీఎం వస్తుందని ముందు నుంచే మరో బీసీ పోటీ లేకుండా చేసుకునేందుకు ఇప్పట్నుంచే ఇంటి పోరు బీజేపీలో. నువ్వు బీసే నేను బీసే. కానీ నువ్వెప్పుడొచ్చావ్.. నేనెప్పుడొచ్చిన. నీ చరిత్రేందీ నా చరిత్రేందీ..? చూసుకుందామా నీ ప్రతాపమో.. నా ప్రతాపమో..? తొడలు చరిచి మీసాలు మేలేసుకుంటున్నారు. ఎవడు ఎక్కువ తిట్టి ఎక్కువ అవమానిస్తే అవతలోడు బయటకు పోతడు. బీసీ సీఎం సీటు నాకే. ఇద్దరిదీ అదే దారి. అందుకే ఒకడిపై మరొకడు ఈటెలు విసురుకుంటున్నారు. వీరందరికీ జనం గోడు పట్టదు. సీఎం సీటు కోసం సిగపట్లు కావాలి. అదీ మూడేండ్ల ముందు నుంచే. ఎంత ముందు చూపో కదా! అదీ సీటు పవర్. అదే పవర్‌కున్న పవర్. అందుకే అధికార యావ అంతింత కాదయా అనేది.




## కులగణన సర్వే... సర్వరోగ నివారిణి..!

### సకల సమస్యల పరిష్కారిణి!!

బలహీన వర్గాల అభ్యున్నతి... సామాజిక న్యాయం..

అందరికీ సంక్షేమ ఫలాలు.. కులగణన డేటానే వీటికి ఆధారం

మెగా హెల్త్ చెకప్‌కు ఇదే మార్గదర్శనం..

స్వతంత్ర నిపుణుల కమిటీతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

వాస్తవం ప్రతినిధి - హైదరాబాద్:

కులగణన సర్వే ద్వారా వచ్చిన వివరాలు కేవలం డేటానే కాదు... అది సర్వరోగ నివారణిలా పనిచేస్తుందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వతంత్ర నిపుణుల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇది కేవలం డేటా కాదని, ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించామని, రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. అర్బన్, రూరల్ ఏరియాల మధ్య వ్యత్యాసాలు, ఇందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- పనులను పరిశీలించిన అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి



# దేవుడి దగ్గర నుంచి.. దయ్యం గెంటివేత..!

దేవుడు చుట్టూ దయ్యాలున్నాయని బిడ్డ చెబితే గానీ ఆ దేవుడికి తెలియలేదనుకుంటా. అంతా జోకే వాళ్లే చుట్టూ చేరి. అందుకే తెలుసుకోలేకపోయాడు. అందుకే బిడ్డ చెప్పిన తరువాత టింగున దేవుడికి జ్ఞానోదయమైంది. అప్పట్నుంచి ఎవరిని చూసినా దయ్యామేమో అనే అనుమానం కలుగుతుదంటే నమ్మండి. వీడా..? వీడా..? కాదు వాడై ఉంటాడు..?? అని తనకు తానే తడిమిచూసుకునే పరిస్థితి వచ్చిందట. ఇక లాభం లేదనుకుని అప్పుడు బయట ప్రపంచం చూడటం మొదలుపెట్టాడంట.



(దండుగుల శ్రీనివాస్)

తన వద్ద ఉంటూ తన గోతులు తవ్వే వారి పట్ల జనం ఏమనుకుంటున్నారు.? లీడర్లేమనుకుంటున్నారు..?? ఇలా అన్ని రకాల సీక్రెట్ నివేదికలు తెప్పించుకున్నాడట. ఏతా వాత తేలిందేమిటంటే తనను చూడగానే సగానికి పైగా బెండయిపోయి మోకరిల్లి బాపు బాపు అని గుండెల్లోతుల్లోంచి ఆప్యాయంగా పిలిచి తన ఇంటి పెంపుడు కుక్కగా ఉన్న వాడే దయ్యమని తేలిందట. దేవుడు ఆశ్చర్యచకితుడయ్యాడు. వీడా నా కొంపముంచుతున్న వాడిలో ఉన్న దయ్యం బేవాకూఫ్ గాడు. ఇన్నాళ్లూ తన చంకనెత్తుకుని తిరిగాను కదరా నిన్ను అని బయటకు రెండు మూడు బూతులు వదిలాడంట. నివేదికలో వీడి నెంబర్ 2గా ఉందట. అంటే మరి మొదటి దయ్యం ఎవరు..? ఆ తరువాత 3, 4, 5......9 దయ్యాలెవరు..? అని ఆత్రుతగా పేజీలన్నీ తిప్పి చూశాడా దేవుడు. వెంటనే గెంటేయాల్సిన దయ్యాల లిస్టులో మొదటి వరుసలో ఉన్న దయ్యం ఇదేనట. కానీ రెండో నెంబర్ దయ్యమని రిపోర్టులో ఉంది. అంటే ఇంకా మిగిలిన దయ్యాలు లిస్టు లోతుగా గుంజే పనిలో ఉందన్నమాట తన గూఢాచార టీమ్. వెంటనే తేరుకున్నాడు. అరేయ్ ఇక వాడి ముఖం నేను చూడను. నేనున్న పరిసర ప్రాంతాల్లోకి కూడా ఆ దయ్యంగాడిని రానీయొద్దు. అవతలికి నూకండ్రా దాన్ని. హుకూం జారీ చేశాడు. ఆగమేఘాల మీద ఆ పని చేసేశాయి ఇంకా నెంబర్లు రూఢీ కాని మిగిలిన దయ్యాలు. ఆ దయ్యం ఫామ్‌హౌజ్ గేటు దాటేదాకా బతిమాలుకుందంట.అరేయ్ దయ్యాల్లారా...! మీ నెంబర్ కూడా రేపో మాపో వస్తదిరా.. మీకూ ఇదే గతి పడుతుంది.. నా బతకేంగాన్రా..! అటు ఆర్మూర్‌కు పోలేను. రేపట్నుంచి ఇక్కడికీ రాలేను... చావమంటార్రా...! పిశాచపు ముం. కొడుకుల్లారా..! పచ్చి బూతులు గుండె లోతుల్లోంచి తన్నుకొస్తున్నాయి. అవేమీ పట్టించుకోవడం లేదు ఇంకా నెంబర్లు రూఢీ కానీ , దయ్యంకాని దయ్యాలుగా చెలామణి అవుతున్న మిగిలిన దయ్యాలు. బయటకు నూకి గేటు వేయగానే ఆ ఆర్మూర్ దయ్యం గట్టిగా గొంతు చిరిగేలా అరుస్తూ తుమారా నెంబర్ బీ జరూర్ ఆయేగా...! అని దుమ్మెత్తిపోసిందట.

### హమారా నెంబర్ కబ్ ఆయేగా..!?

ఒకరి ముఖాలులొకరు చూసుకున్నాయా దయ్యంకాని దయ్యాలు.